www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
26-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 95
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## హైడ్రా కమిషనర్ హల్‌చల్!

- అమీన్‌పూర్‌లో రంగనాథ్ పర్యటన
- ఇకపై మీ ఆటలు సాగవు..కబ్జాలకు చెక్ పెడతా
- టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలపై రంగనాథ్ ఆగ్రహం
- శంభుని గుడి పక్కన నాలా సరి చేయండి..లేదంటే పనులు ఆపండి
- తహసిల్దార్ పై..హైడ్రా కమిషనర్ ఫైర్

2





# కోట్ల విలువైన సర్కారు భూమి కబ్జా!

- ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా పలకలతో ప్రహరీ గోడ
- రెవెన్యూ అధికారుల మౌనం వెనుక మతలబు ఏమిటో?

అయ్యప్ప ఆలయ సమీపంలోని భూమి అన్యాక్రాంతం




3

నిరుపేదలకు గూడు కోసం గుంట భూమి కావాలంటే చుక్కలు చూపించే ప్రభుత్వ అధికారులు.. కోట్ల విలువైన భూమి కబ్జా చేస్తుంటే మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పట్టణ పరిధిలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. రక్షించాల్సిన వారే చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో, భూబకాసురులు రెచ్చిపోతున్నారు. కోట్ల రూపాయల విలువైన సర్కారు స్థలం ప్రైవేటు వ్యక్తుల పరమవుతున్నా, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప దేవాలయం సమీపంలో గల సర్వే నంబర్ 1421లోని ప్రభుత్వ భూమి ఇప్పుడు కబ్జాదారుల కన్ను పడింది. అత్యంత విలువైన ఈ భూమిలో రాత్రికి రాత్రే పలకలు వెలిశాయి. అంతటితో ఆగకుండా, సదరు వ్యక్తులు చుట్టూ ఖడీలు పాతారు. ఈ భూమి విలువ మార్కెట్ ధర ప్రకారం కోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా. ఇంత బహిరంగంగా కబ్జా జరుగుతున్నా, క్షేత్రస్థాయి అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రామాయంపేట, (సిరి న్యూస్ )

## వరద కాలువపై రేకుల తొలగింపు!



- తెల్లాపూర్ మేళ్ల చెరువు కాలువ కబ్జా వివాదంలో వెనక్కి తగ్గిన బిల్డర్
- 'సిరి' వరుస కథనాలతో కదిలిన పరిణామాలు
- కాలువపై వేసిన రేకులు తొలగింపు
- అధికారుల ఆదేశాల నేపథ్యంలో చర్యలు
- శాశ్వత పరిష్కారం కోరుతున్న స్థానికులు

2

సిరి ఎఫెక్ట్

## జోరుగా రేషన్ అక్రమ దందా

- సరిహద్దులు దాటుతున్న పిడిఎస్ బియ్యం
- ఏకంగా డీలర్లతో కుమ్మక్కై కొందరు..
- లబ్ధిదారుల నుంచి సేకరిస్తూ ఇంకొందరు
- "మామూలు"గా సంబంధిత అధికారులు
- ఇటీవల పాపన్నపేట లో 224 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత
- సర్కారు మారిన ఆగని పిడీఎస్ రైస్ దందా



4

## ఏ-బ్లాక్ హెచ్ఎండీఏ భూముల సర్వేపై అనుమానాలు?



తూతూ మంత్రంగా సర్వే.. కబ్జాదారులకు రక్షణ?

- ఉమ్మడి సర్వేలో జీహెచ్ఎంసీ అధికారులే ఎక్కడ?
- పాత సర్వే మ్యాప్‌లు లేకుండానే కొలతలు
- ఇంజనీరింగ్ విభాగం గైర్హాజరు
- రాజకీయ ఒత్తిళ్లపై ఆరోపణలు

సిరి ఎఫెక్ట్






రామచంద్రపురం, మార్చి 25 (సిరిన్యూస్) :తెల్లాపూర్ సాయిబాబా నగర్‌లో ఏబ్లాక్‌కు చెందిన హెచ్ఎండీఏ భూముల ఆక్రమణలపై ★సిరి★ వరుస కథనాల నేపథ్యంలో అధికారులు సర్వే చేపట్టినా అది కేవలం తూతూ మంత్రంగానే ముగిసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆక్రమణలపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ విచిత్రమైన విషయం ఏమిటంటే జీహెచ్ఎంసీ భూములపై ఉమ్మడి సర్వే చేస్తున్నప్పుడు ఆ శాఖ అధికారులు గైర్హాజరు కావడం విచిత్రం. అంతేగాకుండా పాత సర్వే మ్యాపులు లేకుండానే కొలతలు వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మొత్తంగా రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గిన అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేసి చేతులు దులుపుకున్నారనేది నగ్నసత్యం.

6

# వరద కాలువపై రేకుల తొలగింపు!



- తెల్లాపూర్ మేళ్ల చెరువు కాలువ కబ్జా వివాదంలో వెనక్కి తగ్గిన బిల్డర్
- 'సిరి' వరుస కథనాలతో కదిలిన పరిణామాలు
- కాలువపై వేసిన రేకులు తొలగింపు
- అధికారుల ఆదేశాల నేపథ్యంలో చర్యలు
- శాశ్వత పరిష్కారం కోరుతున్న స్థానికులు




**రామచంద్రపురం, మార్చి 25 (సిరిన్యూస్):** తెల్లాపూర్ మేళ్ల చెరువు వరద కాలువ కబ్జాలపై సిరి దినపత్రిక ప్రచురించిన వరుస కథనాలకు స్పందన లభించింది. కాలువపై రేకులు వేసి నిర్మాణాలకు యత్నించిన బిల్డర్ బుధవారం వాటిని తొలగించారు. అధికారుల దృష్టి, ప్రజా ఒత్తిడి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల మేళ్ల చెరువు పైభాగంలో ఉన్న వరద కాలువపై రాత్రివేళల్లో యంత్రాలతో పనులు చేపట్టి కాలువను క్రమంగా కుదిస్తూ రేకులు వేయడం స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఈ అంశాన్ని 'సిరి' వరుస కథనాల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో విషయం అధికారుల దృష్టికి వెళ్లింది. తదుపరి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఉమ్మడి సర్వే చేపట్టి కాలువ హద్దుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించారు. కాలువపై ఏర్పాటు చేసిన రేకులను తొలగించాలని అధికారుల నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.

### తొలగించిన రేకులు

అధికారుల ఆదేశాలు, పెరుగుతున్న ప్రజా ఒత్తిడి నేపథ్యంలో బిల్డర్ కార్మికులతో కలిసి కాలువపై వేసిన రేకులను బుధవారం తొలగించారు. దీంతో కాలువ సహజ ప్రవాహానికి అడ్డంకులు తొలగినట్లయ్యాయి. స్థానికులు ఈ చర్యను స్వాగతించారు.

### ఇంకా అప్రమత్తత అవసరం

అయితే కాలువ పరిధిలో ఇప్పటికే మట్టిపోసిన ప్రాంతాలు ఇంకా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. పూర్తి స్థాయి సర్వే పూర్తి చేసి కాలువ అసలు వెడల్పును పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. కాలువ హద్దులు స్పష్టంగా గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని, మళ్లీ కబ్జాలు జరగకుండా పర్యవేక్షణ పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





- అమీన్ పూర్ లో రంగనాథ్ పర్యటన
- ఇకపై మీ ఆటలు సాగవు.. కబ్జాలకు చెక్ పెడతా
- టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలపై రంగనాథ్ ఆగ్రహం
- కూల్చివేతల పేరిట డ్రామా... అధికారులను ప్రశ్నించిన రంగనాథ్
- కబ్జా చేస్తే కేసు పక్కా..
- శంభుని గుడి పక్కన నాలా సరి చేయండి.. లేదంటే పనులు ఆపండి
- తహసిల్దార్ పై.. హైడ్రా కమిషనర్ ఫైర్

# హైడ్రా కమిషనర్ హల్‌చల్ !

**అమీన్ పూర్, మార్చి 25(సిరి న్యూస్):** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే ఎలాంటి రాజీలేదని అధికారులపై మండిపడ్డారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులకు కమిషనర్ రంగనాథ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 1000 సర్వే నంబర్ లో వెలిసిన భవనాలను గుర్తించి కూల్చివేతలు చేపట్టాలని తహసిల్దార్ పై ఫైర్ అయ్యారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే కూల్చేతలు చేపట్టాలని స్పష్టం చేశారు. సర్వే నంబర్లు 1064, 1056, 993, 767 లలో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపడితే తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శంభుని గుడి పక్కన ఉన్న నాలాను పూర్తిగా కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని, తక్షణమే పనులు ఆపివేయాలని అధికారులకు ఆదేశించారు. నాలా పనులు పూర్తి అయ్యేదాకా ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసిన ఎంతటి వ్యక్తులైన సరే అక్రమాలకు పాల్పడితే వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపడితే పక్కాగా కూల్చండి, నామమాత్రపు కూల్చుడు వద్దంటూ సీరియస్ అయ్యారు. ప్రభుత్వ భూముల సర్వేలు కచ్చితంగా పారదర్శకంగా చేయాలని సర్వేయర్లకు సూచించారు. ప్రభుత్వ భూముల రక్షణలో సర్వేయర్ల పాత్ర కీలకమని ఆయన వ్యాఖ్యానించారు. ఫీల్డ్ లో ప్రత్యక్షంగా తనిఖీలు పెంచాలని సూచించారు. సర్వే రిపోర్టులు సమయానికి సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. సర్వేల్లో తప్పులు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### శంభునికుంటను కాపాడండి : సిపిఎం నాయకులు నరసింహ రెడ్డి

అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బీరంగూడలో ఉన్న శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడి ప్రజలందరికీ ఉపయోగపడేలా సుందరీకరణ చేయాలని సిపిఎం నాయకులు నరసింహారెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వినతిపత్రం అందజేశారు. చెరువులు, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని అన్నారు. సర్వేనెంబర్ 765 లో 22 ఎకరాల 12 గుంటల భూమి ఉందని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల అండదండలతో పెద్ద ఎత్తున





# కోట్ల విలువైన సర్కారు భూమి కబ్జా!

- అయ్యప్ప ఆలయ సమీపంలోని భూమి అన్యాక్రాంతం
- ప్రభుత్వ భూమిలో యధేచ్ఛగా పలకలతో ప్రహరీ గోడ
- రెవెన్యూ అధికారుల మౌనం వెనుక మతలబు ఏమిటో ?



**రామాయంపేట, మార్చి 25 (సిరి న్యూస్ ):** నిరుపేదలకు గూడు కోసం గుంట భూమి కావాలంటే చుక్కలు చూపించే ప్రభుత్వ అధికారులు.. కోట్ల విలువైన భూమి కబ్జా చేస్తుంటే మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పట్టణ పరిధిలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. రక్షించాల్సిన వారే చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో, భూబకాసురులు రెచ్చిపోతున్నారు. కోట్ల రూపాయల విలువైన సర్కారు స్థలం ప్రైవేటు వ్యక్తుల పరమవుతున్నా, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప దేవాలయం సమీపంలో గల సర్వే నంబర్ 1421లోని ప్రభుత్వ భూమి ఇప్పుడు కబ్జాదారుల కన్ను పడింది. అత్యంత విలువైన ఈ భూమిలో రాత్రికి రాత్రే పలకలు వెలిశాయి. అంతటితో ఆగకుండా, సదరు వ్యక్తులు చుట్టూ ఖడీలు పాతారు. ఈ భూమి విలువ మార్కెట్ ధర ప్రకారం కోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా. ఇంత బహిరంగంగా కబ్జా జరుగుతున్నా, క్షేత్రస్థాయి అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### పేదోడికి ఒక నీతి.. పెద్దోడికి మరో నీతా?...

సామాన్య పేద ప్రజలు తలదాచుకోవడానికి చిన్నపాటి గుడిసె వేసుకున్నా లేదా గూడు కోసం చిన్న స్థలాన్ని ఆక్రమించినా క్షణాల్లో వాలిపోయే రెవెన్యూ సిబ్బంది, ఇప్పుడు కోట్ల విలువైన భూమి కబ్జా అవుతుంటే ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చిన్న చిన్న ఆక్రమణలపై హడావుడి చేసే అధికారులు, అంగ బలం, ఆర్థిక బలం ఉన్నవాళ్లు చేస్తున్న భూకబ్జాల దగ్గరకు వచ్చేసరికి మౌనం పాటించడం వెనుక ఆంతర్యం ఏమిటి? అని పట్టణ ప్రజలు నిలదీస్తున్నారు.

### పట్టణంలో పెరుగుతున్న ఆక్రమణలు

రోజురోజుకు పట్టణంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. అధికారుల ఉదాసీనతే ఆక్రమణదారులకు వరంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.. అయ్యప్ప దేవాలయం వంటి కీలక ప్రాంతాల్లోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని, 1421 సర్వే నంబర్‌లో జరిగిన ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ప్రహరీ గోడలను కూల్చివేసి, కబ్జాకు పాల్పడిన వారిపై, వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ యంత్రాంగం ఏ విధంగా స్పందిస్తుందో, ప్రభుత్వ ఆస్తులను కాపాడుతుందో లేదో వేచి చూడాలి.



### చర్యలు తీసుకుంటాం... రజనీకుమారి, తహసిల్దార్ రామాయంపేట

రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప గుడి సమీపంలో సర్వేనెంబర్ 1421 ప్రభుత్వ భూమిలో పలకలు పాతిన విషయం తమకు తెలియదని, అసైన్డ్ ల్యాండ్ భూమిలో పలకలు ఉన్నట్లయితే వెంటనే తొలగించి, భూమి స్వాధీనం చేసుకుంటాం. ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించుకున్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదు.






# జోరుగా రేషన్ అక్రమ దందా

- సరిహద్దులు దాటుతున్న పిడిఎస్ బియ్యం
- ఏకంగా డీలర్లతో కుమ్మక్కై కొందరు..
- లబ్ధిదారుల నుంచి సేకరిస్తూ ఇంకొందరు
- ఉమ్మడి జిల్లాలో జోరుగా ఇల్లిగల్ దందా
- -"మామూలు"గా సంబంధిత అధికారులు
- నామమాత్రపు దాడులతో సరి
- ఇటీవల పాపన్నపేట లో 224
- క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత
- సర్కారు మారిన ఆగని పిడీఎస్ రైస్ దందా

**పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత దేశం బియ్యం దారిమల్లుతోంది. అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు తీసుకొచ్చిన... కొత్తదారుల్లో పిడిఎస్ రైస్ సరిహద్దులు దాటుతూనే ఉంది. కొందరు రేషన్ డీలర్లతో కుమ్మక్కై దందా నడుపుతుండగా మరికొందరు దళారులను పెట్టుకొని లబ్ధిదారుల నుంచి రూ 8-10లకు కొనుగోలు చేసి రూ 2530 వరకు మిల్లర్లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే అమ్యామ్యాలకు అలవాటు పడిన అధికారులు నామమాత్రపు దాడులతో చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా సివిల్ సప్లై అధికారులు అక్రమంగా రవాణా చేసే వారితో పాటు రీసైకిలింగ్ చేసే మిల్లర్లపై నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో వాహనాల తనిఖీ ల్లో భాగంగా 224 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడటం చూస్తుంటే ఉమ్మడి మెదక్ జిల్లాలో రేషన్ మాఫియా రూ కోట్ల లో దందా సాగుతున్నట్లు స్పష్టమవుతోంది. దొరికితే దొంగ లేదంటే దొర అన్న చందంగా అక్రమ పిడిఎస్ రైస్ వ్యాపారం సాగుతోంది.**

**మెదక్ ప్రతినిది, మార్చి 25(సిరి న్యూస్)** నిరుపేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం విక్రమార్కులు పందికొక్కుల్ల తినేస్తున్నారు. పిడిఎస్ రైస్ అక్రమార్కుల పాలవకుండా ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు తీసుకొచ్చిన అక్రమార్కులు వాటిని తరలించేందుకు కొత్తదారులను వెతుకుతున్నారు. ప్రతి నెల రేషన్ బియ్యం డీలర్లకు చేరిన కొద్ది రోజుల వ్యవధిలోనే తిరిగి రైస్ మిల్లులోకి చేరుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో అక్రమ బియ్యం వ్యాపారులు చేసే కొంతమంది మిల్లర్లు నేరుగా రేషన్ డీలర్లతో కుమ్మక్కై దందా సాగిస్తుండగా మరికొందరు దళారులను ఏర్పాటుచేసుకొని లబ్ధిదారుల నుంచి నేరుగా కిలో రూ 15 నుంచి రూ 20 చొప్పున కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని కిలో 25 నుంచి 30 వరకు మిల్లర్లు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం పేదలకు ఉచితంగా బియ్యాన్ని అందించాలనే లక్ష్యం నీరుగారుతోంది.

## సేకరణ ఇలా..

రేషన్ బియ్యం డీలర్లకు చేరిన వెంటనే లబ్ధిదారులకు కిలో రూ 20 చొప్పున ముందుగా మాట్లాడుకున్న ప్రకారం డీలర్లు డబ్బులు ఇస్తున్నారు. టెక్నాలజీని వాడుకుంటూ లబ్ధిదారులకు గూగుల్ పే, ఫోన్ పే రూపంలో వారి ఖాతాలో జమ చేస్తున్నారు. ఈ విధంగా సేకరించిన బియ్యాన్ని నేరుగా రీసైక్లింగ్ చేసే మిల్లులకు దొంగ చాటుగా 30 రూపాయలకు విక్రయించడం ఒక పద్ధతి అయితే కొంతమంది మిల్లర్లు నేరుగా దళారులను నియమించుకొని ఊరంతా తిరుగుతూ పిడిఎఫ్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు. ఈ విధంగా కొనుగోలు చేసిన బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా నేరుగా మిల్లులకు తరలించి అధిక రేటుకు అమ్ముతారు అయితే ఈ మొత్తం వ్యవహారంలో పెద్ద మొత్తంలో మిల్లులకు సరఫరా బియ్యాన్ని వదిలేసి ఆటోవాలా ,చిన్న మొత్తంలో రవాణా చేసే బియ్యాన్ని పట్టుకొని అధికారులు కేసులు నమోదు చేస్తున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వెలువెత్తుతున్నాయి.

## సరిహద్దులు దాటుతున్న వైనం

అక్రమంగా సేకరించిన రేషన్ బియ్యాన్ని కొంతమంది మిల్లర్లు స్థానికంగా ఉన్న మిల్లులోనే సన్న బియ్యం గా మార్చి రిసైక్లింగ్ చేసి బ్యాగుల్లో ప్యాక్ చేసి ఆయా మిల్లర్ల పేర లెబిలింగ్ చేసి మరీ సొంత బ్రాండ్ పేరిట పక్క రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తూ రూ. కోట్ల లో వెనకేసుకుంటున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది.అయితే ఈ మొత్తం వ్యవహారం లో కొంత మంది అధికారులకు కూడా ప్రతినెలా వాటాలు ముట్ట చెప్పడంతో వారు కూడా నామవాత్రము తనిఖీలు చేస్తూ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా అక్రమ బియ్యం దందా చేసే వారికి పిడిఎస్ బియ్యం కాసుల వర్షం కురిపిస్తుండగా ప్రభుత్వానికి మాత్రం పెద్ద ఎత్తున నష్టాన్ని మిగులుస్తుందనేది వాస్తవం.

## నామమాత్రంగానే తనిఖీలు..?

అక్రమంగా పిడిఎస్ బిర్యాని రవాణా చేసే వారితో పాటుగా ఆ బియ్యాన్ని సన్నబియంగా రీసైక్లింగ్ చేసే కొన్ని మిల్లులపై కొరడా జులిపించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆటోల్లో ఇతర చిన్న వాహనాల దందా చేసుకునే వారిని అప్పుడప్పుడు పట్టుకుని కేసులు చేస్తున్న అధికారులు పెద్ద మొత్తంలో లారీల్లో వందలాది క్వింటాళ్ల రేషన్ బియ్యం ఇల్లీగల్ గా తరలిస్తున్న వారిని పట్టుకోవడంలో సంబంధిత అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులకు మామూలు ఇస్తే దాడులు చేయరని,ఎవరికి ఎంత ముట్ట చెప్పాలో అంత ఇస్తున్నామని కొంతమంది మిల్లర్లు బహిరంగంగానే చెప్పుకొస్తున్నట్లు సమాచారం. బియ్యం పక్కదారి పట్టకుండా సివిల్ సప్లై అధికారులు అక్రమ రవాణా చేసే వారితో పాటు రీసైకిలింగ్ చేసే మిల్లర్లపై నిగా ఉంచి కఠిన చర్యలు తీసుకొని బియ్యం అక్రమ రవాణా పై అడ్డుకట్ట వేయాలని ప్రజాసంఘాల డిమాండ్ చేస్తున్నారు




## కాంగ్రెస్ సర్కార్ లోనూ ఆగని రేషన్ దందా

అక్రమాదందా ను అరికడుతామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రేషన్ దందా యధావిధిగా కొనసాగుతూనే ఉంది.శుక్రవారం మెదక్ జిల్లా పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంలో మెదక్-బొడ్మట్ పల్లి రహదారి పై పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా 224 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడింది. అనుమానం వచ్చి లారీ తనిఖీ చేయగా హైదరాబాద్ నుంచి వచ్చినట్లు పోలీసులు, సివిల్ సప్లయ్ అధికారులు చెబుతుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.అక్రమ రేషన్ బియ్యం దందా లో సంబందిత అధికారుల హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ రేషన్ దందా కు ఉమ్మడి మెదక్ జిల్లా కేరాఫ్ గా మారిందనే చర్చ జోరుగా సాగుతోంది.గతంలో జిల్లాలో పనిచేసి బదిలీ పై వెళ్లిన డిస్ట్రిక్ సివిల్ సప్లయ్ ఆఫీసర్ శ్రీనివాస్ , మరో రిటైర్డ్ ఉన్నతాధికారి హయాంలో మిల్లర్లు పెద్ద ఎత్తున అక్రమ దందా కొనసాగించి వందల కోట్లుసంపాదించుకున్నారు.వీరి సంపాదనలో రూ కోట్ల లో ఉన్నతాధికారులకు, రూ లక్షల్లో సివిల్ సప్లయ్ సిబ్బందికి మామూళ్ళ రూపంలో అందాయానేది జగమెరిగిన సత్యం.జిల్లా కలెక్టర్లు ప్రత్యేక నజర్ పెట్టి రేషన్ మాఫియా గుట్టురట్టు చేసి బాద్యులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.


## విద్యార్థుల సంక్షేమంపై
# ప్రత్యేక దృష్టి



• **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ ప్రతినిధి, మార్చి25(సిరి న్యూస్)** జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' అమలును కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, మెస్ నిర్వహణ, అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెరుగైన ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంట గదిలో ఉడికించిన అన్నం, కూరల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు., పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆర్ బి ఎస్ కే ఆరోగ్య శిబిరం నిర్వహించి బాలికల గైనకాలజీ సమస్యలకు చికిత్సలు అందించడం తోపాటు , బాలికల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.శిబిరాల ద్వారా చిన్నపాటి ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉచితంగా చికిత్స మరియు అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని విద్యార్థినిల విద్యా సామర్థ్యాలు సంతృప్తినిచ్చాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. నాణ్యమైన మెనూ పగడ్బందీగా అమలు చేస్తున్నారని చెప్పారు. డిసిహెచ్ఎస్ శివదయాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పౌష్టిక ఆహార లోపం, ఐరన్, విటమిన్, థైరాయిడ్ ,కంటి సమస్యలు, నెలసరి సమస్యలు గుర్తించి వారి పూర్తిస్థాయిలో చికిత్స అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు 216 మందికి పరీక్షలు పూర్తయినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయులు హెల్త్ క్యాంప్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# రామాయంపేట నియోజకవర్గ పునరుద్ధరణే లక్ష్యం

• **సాధన సమితి డిమాండ్**

• **తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**రామాయంపేట, మార్చి 25 (సిరి న్యూస్ )** రామాయంపేట నియోజకవర్గాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ 'రామాయంపేట నియోజకవర్గ సాధన సమితి' నాయకులు బుధవారం స్థానిక తహసిల్దార్ రజనీ కుమారికి వినతిపత్రాన్ని సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రామాయంపేటకు పూర్వ వైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు అనంతరం వివిధ పార్టీల నాయకులు విలేకరులతో మాట్లాడారు.

### చౌదరి సుప్రభాత రావు (బీఆర్ఎస్ నాయకులు ):

1951 నుండి 2009 వరకు నియోజకవర్గంగా కొనసాగిన రామాయంపేట గత డీలిమిటేషన్‌లో అన్యాయానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఈ ప్రాంతాన్ని తిరిగి నియోజకవర్గం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

### రాగి రాములు (బీజేపీ నాయకులు)

ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిని అందించిన ఘన చరిత్ర రామాయంపేటకు ఉందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పునర్విభజనలో న్యాయం జరిగేలా పోరాడతామని తెలిపారు.

### డి. జి. శ్రీనివాస శర్మ (TUWJ(iJU) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు


రామాయంపేట నియోజకవర్గ పునరుద్ధరణ అనేది ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల అని, ఈ ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

### బాలమణి (సీపీఎం నాయకురాలు )

నియోజకవర్గం రద్దు కావడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిందని, రాజకీయంగానే కాకుండా పరిపాలనాపరంగా కూడా రామాయంపేటను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### మెట్టు గంగారం (బీసీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు )

అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి రామాయంపేట హక్కుల కోసం కొట్లాడాలని, ఈ మేరకు తహసిల్దార్ ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు తమ విజ్ఞప్తిని పంపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మరియు వివిధ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు అవినాష్ రెడ్డి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ అక్కన్నపేట మాజీ ఎంపీటీసీ సిద్ధ రాములు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల శేఖర్ అక్కన్నపేట సర్పంచి యాదగిరి నందిగామ సర్పంచ్ ఆకుల రమేష్ రాయలపూర్ ఉప సర్పంచ్ ప్రశాంత్ రామాయంపేట బిజెపి నాయకులు పబ్బ సత్యనారాయణ ఎమ్మార్పీఎస్ నాయకులు పాతూరి రాజు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాములు తదితరులు పాల్గొన్నారు






## డబుల్ బెడ్ రూమ్ లను
# లబ్ధిదారులకు పంపిణి చేయాలి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ మార్చి 25 (సిరి న్యూస్)** అసెంబ్లీలో సమావేశాలలో భాగంగా బుధవారం ససంగ్ సభలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డబల్ బెడ్ రూమ్ సమస్యపై మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కల నిజం చేయుటకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నర్సాపూర్ పట్టణంలో 500 డబుల్ బెడ్ రూమ్ లను మంజూరు చేసిందని 248 డబల్ బెడ్ రూమ్స్ పూర్తి అయినవి వాటికి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ బిగిస్తే లబ్ధిదారులు ఉండవచ్చని అన్నారు పలుమార్లు ధర్నాలు రాస్తారోకలు చేశామని అయిన కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా జాప్యం చేస్తుందని ఇంకా 252 డబల్ బెడ్ రూమ్ వివిధ దశల్లో ఉన్నాయి వాటికి మూడు కోట్లు విడుదల చేస్తే పూర్తి అవుతాయని కొంతమందికి బేస్ మెంట్ రూపంలో ఉన్న పాత ఇంటికి బిల్లులు మంజూరు చేయడం లేదని ఆవేదన చెపుతున్నారని వారికి త్వరగా బిల్లులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు





Hyderabad Metropolitan Development Authority
Block-A, HMDA Complex, Tarnaka, Hyderabad – 07.

Lr.No. B1/27018/2017. Dt. 18-10-2017

To
The Collector,
Sangareddy District

Sir,

Sub:- HMDA – Lands – Ramchandrapuram Mandal – Tellapur village – Request for regularization of plot under LRS – Sought for clarification – Reg.


Ref:- 1) This office Lr.No. B1/27018/07 Dt. 6.10.2016 and 3.3.2017
2) Rep of Sai Babanagar Welfare Association Dt. 23.8.2017 & 15.9.2017
3) This office Lr.No. B1/27018/2017 Dt. 28.8.2017 addressed to the Tahsildar, RC Puram.
****

I invite kind attention to the references cited, wherein Sri Sai Babanagar Welfare Association, Tellapur have requested the Metropolitan Commissioner, HMDA for regularization of applications under LRS in Sy.No. 323/4, 324/2, 325/2, 323/6 of Tellapur village, RC Puram Mandal, as these lands allotted to political sufferers.

The matter has been examined with particulars of number of lands handed over to the HMDA and found that in an extent of Ac. 224.13 gts of Tellapur village, Ramchandrapuram Mandal, Medak District has been handed over to the HMDA on 15.1.2001 by the revenue department for the purpose of development of land through panchanama. The details are hereunder:-

| Sy.No. | Total Extent | Bit Numbers handed over to HUDA | Extent assigned to landless poor | Extent resumed | Extent of Govt. land | Total Extent handed over to HUDA |
|---|---|---|---|---|---|---|
| 323 | 157.08 | 323/14 | - | - | 13.37 | 13.37 |
| 323 | | 323/19 | - | - | 25.06 | 25.06 |
| 324 | 12.14 | 324/1 | - | - | 2.13 | 2.13 |
| 325 | 18.34 | 325/1 | 4.30 | 4.30 | 6.20 | 11.10 |
| 326 | 20.37 | 326/1 | 12.00 | 12.00 | 3.37 | 15.37 |
| 327 | 17.26 | 327 | 8.26 | 8.26 | 9.00 | 17.26 |
| 328 | 17.09 | 329/1 | 11.20 | 11.20 | 5.29 | 17.09 |
| 329 | 17.08 | 329/1 | 12.38 | 12.38 | 1.32 | 14.30 |
| 330 | 21.12 | 330/1 | 21.12 | 21.12 | - | 13.12 |
| 331 | 16.16 | 331 | 15.35 | 15.35 | 0.21 | 16.16 |
| 332 | 15.03 | 332/1 | 8.18 | 8.18 | 1.21 | 9.39 |
| 336 | 10.28 | 336/1 | 9.26 | 9.26 | 0.02 | 9.28 |
| 337 | 11.35 | 337/1 | 9.35 | 9.35 | 1.00 | 10.35 |
| 338 | 16.20 | 338 | 14.00 | 14.00 | 2.20 | 16.20 |
| 339 | 14.22 | 339 | 9.00 | 9.00 | 5.22 | 14.22 |
| 340 | 14.33 | 340 | 10.33 | 10.33 | 4.00 | 14.33 |
| TOTAL | 382.25 | | 148.33 | 148.33 | 83.20 | 224-13 |

While the matter stood thus, as many as (39)WP's were filed against the resumptions of lands. The numbered W.P.No.19673/2006 and 38 others batch







సిరి ఎఫెక్ట్

# ఏ-బ్లాక్ హెచ్ఎండీఏ భూముల సర్వేపై అనుమానాలు?

## తూతూ మంత్రంగా సర్వే.. కబ్జాదారులకు రక్షణా?

- ఉమ్మడి సర్వేలో జీహెచ్ఎంసీ అధికారులే ఎక్కడ?
- పాత సర్వే మ్యాప్‌లు లేకుండానే కొలతలు
- ఇంజనీరింగ్ విభాగం గైర్హాజరు
- రాజకీయ ఒత్తిళ్లపై ఆరోపణలు

**రామచంద్రపురం, మార్చి 25 (సిరిన్యూస్) :తెల్లాపూర్ సాయిబాబా నగర్‌లో ఏబ్లాక్‌కు చెందిన హెచ్ఎండీఏ భూముల ఆక్రమణలపై ★సిరి★ వరుస కథనాల నేపథ్యంలో అధికారులు సర్వే చేపట్టినా అది కేవలం తూతూ మంత్రంగానే ముగిసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆక్రమణలపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ విచిత్రమైన విషయం ఏమిటంటే జీహెచ్ఎంసీ భూములపై ఉమ్మడి సర్వే చేస్తున్నప్పుడు ఆ శాఖ అధికారులు గైర్హాజరు కావడం విచిత్రం. అంతేగాకుండా పాత సర్వే మ్యాపులు లేకుండానే కొలతలు వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మొత్తంగా రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గిన అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేసి చేతులు దులుపుకున్నారనేది నగ్నసత్యం.**

### కంచె మాయం.. కానీ చర్యలు శూన్యం

దాదాపు పది రోజుల క్రితం నిర్వహించిన ప్రాథమిక సర్వేలో హెచ్ఎండీఏ అధికారులు ఆక్రమణలను గుర్తించినట్లు తెలిసింది. ఆ సమయంలో కంచె మాయం కావడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసినప్పటికీ, ఇప్పటివరకు కంచె తొలగించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం అనుమానాలకు దారితీస్తోంది.

### హెచ్ఎండీఏ భూమిపై రహదారి ఎవరి అనుమతితో..?

ఏకంగా హెచ్ఎండీఏ భూమిని ఆక్రమించి మట్టి రహదారి నిర్మాణం చేపట్టినా కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలు కబ్జాదారులకు ప్రోత్సాహం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తున్నారు.

### జీహెచ్ఎంసీ లేకుండానే సర్వే--- అనుమతులపై సందేహాలు..

నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన గ్రేటర్ హైదరాబాద్ కార్పోరేషన్ అధికారులను పక్కన పెట్టి కేవలం రెవెన్యూ అధికారులతో మాత్రమే ఉమ్మడి సర్వే నిర్వహించడం మరింత అనుమానాలకు తావిస్తోంది. నిర్మాణాలకు సరైన రహదారి లేకపోవడంతో ప్రభుత్వ భూమిని వినియోగించుకున్నట్లు తెలిసినా జీహెచ్ఎంసీ అధికారులను సర్వేకు పిలవకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### పాత సర్వే మ్యాప్‌లు లేకుండానే హద్దుల నిర్ణయం?

స్థలంలో కంచె తొలగించి నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో అధికారులు పాత సర్వే మ్యాప్‌లు తీసుకురాకుండా సర్వే నిర్వహించడం కూడా విమర్శలకు దారితీస్తోంది. భూమి హద్దులు స్పష్టంగా నిర్ధారించాల్సిన సమయంలో రికార్డులు లేకపోవడం అనుమానాస్పదంగా మారింది.

### ఇంజనీరింగ్ విభాగం గైర్హాజరు---ఫెన్సింగ్ ఎలా?..

సర్వే అనంతరం హద్దులు నిర్ణయించి కంచె వేయడానికి వచ్చిన అధికారులు తమ వెంట ఇంజనీరింగ్ విభాగాన్ని తీసుకురాకపోవడం కూడా సందేహాలకు తావిస్తోంది. అసలు ఎలాంటి అనుమతులతో నిర్మాణాలు సాగుతున్నాయో తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బయటపెడుతోంది.

### రాజకీయ ఒత్తిళ్ల నీడలో అధికారుల మౌనం?..

ఈ పరిణామాల నేపథ్యంలో కొందరి ఒత్తిళ్లకు లోనై అధికారులు కబ్జాదారులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూములకు రక్షణగా ఉండాల్సిన అధికారులే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో ఎవరి ప్రోద్బలం ఉందో, ఎందుకు చర్యలు ఆలస్యం అవుతున్నాయో అధికారులు వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.














# రామాయంపేటలో ఘనంగా 32వ భగవద్గీత వార్షికోత్సవం

**రామాయంపేట, మార్చి 25 (సిరి న్యూస్ )** రామాయంపేట పట్టణంలోని గీత భవనంలో బుధవారం నాడు 32వ భగవద్గీత వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం భగవద్గీత వార్షికోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ రకాల పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు.. బుధవారం నాడు కూడా తెల్లవారుజామున భక్తులందరూ గీతా భవనం వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో భజనలు చేసుకుంటూ ర్యాలీగా నగర సంకీర్తన కావించారు. ఆ తర్వాత గీత భవనంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు దొర్బల కుమార శర్మ భగవద్గీత ప్రవచనం చదివి వినిపించారు. ప్రముఖ సంస్కృత ఆంధ్ర పండితులు స్వర్గీయ దోర్బల విశ్వనాథ శర్మ 30 సార్లు భగవద్గీత పారాయణం చేయగా, అతని కుమారుడైన దొర్బల కుమార శర్మ ప్రస్తుతం రెండు సంవత్సరాలుగా పారాయణం చేస్తున్నారు. భగవద్గీత సేవా సమితి ఆధ్వర్యంలో సభ్యులు అందరూ కుమార్ శర్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు కౌన్సిలర్లకు సన్మానం. కాగా సమావేశంలో రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు గుప్తా, పుట్టి సందీప్ తదితరులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత సేవా సమితి అధ్యక్షుడు కూర అంజయ్య, ప్రధాన కార్యదర్శి Tచంద్రమౌళి, సభ్యులు కృష్ణ హరి, బల్ల రాజయ్య, గబ్బుల వెంకటేశం, గుండు సత్యనారాయణ, ఆర్ ముత్యాలు తోటవిటల్, కైరం కొండ పెంటయ్య, పోతన వెంకటేశం, ఎనిశెట్టి లక్ష్మీపతి, ఎనిశెట్టి వెంకటేశం, దేవుని రాములు పాల్గొన్నారు.



# రోడ్డు వెడల్పుకు సహకరిస్తాం

- లికిత పూర్వకంగా రాసిచ్చిన వ్యాపారస్తులు
- ఆస్తులు కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుంది
- త్వరలోనే రామాయంపేటలో ఇరువైపులా 40 ఫీట్లు రోడ్డు వెడల్పు పనులు





**రామాయంపేట, మార్చి 25 (సిరి న్యూస్ )** రామాయంపేట పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు త్వరలోనే శ్రీకారం చేస్తామని, అలాగే ఎవరు ఊహించనట్లుగా రామాయంపేట మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని మున్సిపల్ పాలకవర్గం సభ్యులు తెలిపారు. బుధవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక మెదక్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల కోసం మార్కింగ్ నిర్వహించారు. 40 ఫీట్ల రోడ్డు వెడల్పు చేసేందుకుగాను వ్యాపారస్తులు సహకరించాలని పాలకవర్గం సభ్యులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు కిరువైపులా 40 ఫీట్లు వెడల్పు చేసేందుకు పలువురు వ్యాపారస్తులు అంగీకారం తెలిపారు. పాలకవర్గం సభ్యులకు లిఖితపూర్వకంగా 40 ఫీట్ల రోడ్డు వెడల్పు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్తులు కోల్పోయిన వారికి ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు కృషి చేస్తామని, ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు సహకారంతో బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 40 ఫీట్ల రోడ్డు వేసేందుకు అంగీకరించిన వ్యాపారస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. మొదటి పేస్ లో రోడ్డు విస్తీర్ణ పనులు రెండు మూడు రోజుల్లో ప్రారంభిస్తామని పాలకవర్గం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్, రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు దేమె యాదగిరి, జిల్లా కార్యదర్శి పోచమ్మల గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాకి స్వామి, బోట్ల బాబు, బైరం కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# చిట్కుల్ లో శాస్త్రోక్తంగా శ్రీ సీత రామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

- ముగిసిన ద్విదినాత్మక ప్రతిష్ఠాపన క్రతువులు
- భక్తులకు దర్శనం ఇచ్చిన సీతా రాములు
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు, కాలనీ వాసులు, భక్తులు

**పటాన్ చెరు, మార్చి 25, (సిరి న్యూస్):** ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో నిర్మించిన శ్రీ హనుమ సమేత సీతా రామ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండువగా ముగిసింది. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా, బుధవారం తెల్లవారు జాము నుండే వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:43 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తాన స్వామి వారి యంత్ర స్థాపన, బింబ స్థాపన, శిఖర స్థాపన ఘట్టాలను అత్యంత వైభవంగా పూర్తి చేశారు. అనంతరం మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ గావించి, నేత్రోన్మీలనము నిర్వహించారు. ఆలయ నిర్మాణంతో పాటు కాలనీలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు నీలం మధు ముదిరాజ్ తీసుకున్న ఈ చొరవను కాలనీ వాసులు కొనియాడుతున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం మూర్తులకు ప్రత్యేక కళా కుంభాభిషేకము, శ్రీ సీతారామ స్వామి దేవతా అర్చనలు నిర్వహించారు. మహానివేదన, మంగళ నీరాజనాల అనంతరం భక్తులకు రక్షాధారణ, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో చిట్కుల్ పుర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, భక్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ▪ ప్రవేశ పరీక్షలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థుల ప్రభంజనం




**పాపన్నపేట మార్చి 25 (సిరి న్యూస్):** తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. పాఠశాల నుండి 15మంది విద్యార్థిని విద్యార్థులు ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షలకు హాజరు కాగా రాష్ట ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రిజల్ట్స్ మంగళవారం సాయంత్రం ప్రకటించడంతో శ్రీ విద్య పాఠశాల నుండి మొదటి విడత జాబితాలో 14మంది విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ కు అర్హత సాధించారు. కాగా పాఠశాల నుండి 15మంది విద్యార్థిని విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొని పరీక్ష వ్రాయగా 14మంది విద్యార్థులు ర్యాంకు సాధించడం కోసం కృషి చేసిన ఉపాధ్యాయులు దుర్గ. సునీత. అనురాధ. షీలా. విలాస్. జ్యోతిరాజ్ ప్రధాన్ లు పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్లు నిటలాక్షప్ప, సుమన్, అభినందించారు. ప్రతి ఏటా తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష లలో ఇలాంటి ఫలితాలు పునరావృతం కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు

# నిత్యావసర వస్తువుల పంపిణి లో పారదర్శకత ఉండాలి

▪ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ ప్రతినిధి, మార్చి25(సిరి న్యూస్)** మూడు నెలల నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబు దారీతనం ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు.బుధవారం కౌడిపల్లి మండలం లోని కొట్టాల, వెల్మకన్య గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. మూడు నెలల రేషన్ పంపిణీ విషయంలో పారదర్శకత జవాబు దారుతనం పాటించాలని చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్ధవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్ధవంతంగా ఉద్దేశించిన లబ్దిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద్ , డిఎం సివిల్ సప్లై జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య పరీక్షలతో విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ

**వెల్దుర్తి మార్చ్ 25,( సిరి న్యూస్):** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణను పరిశీలించారు. మెస్, అల్పాహారం నాణ్యతను తనిఖీ చేసి శుచిరుచికరమైన ఆహారం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతులు, సమస్యలపై ఆరా తీశారు. ఆహార సరుకుల నాణ్యతను పరిశీలించి మెరుగైన ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఆరబ ీసకే హెల్త్ క్యాంప్ ద్వారా బాలికల ఆరోగ్యంపై అవగాహనతో పాటు గైనకాలజీ సమస్యలకు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. డి.సి.హెచ్ఎస్ శివదయాల్ ప్రకారం ఇప్పటివరకు 216 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, పౌష్టికాహార లోపం, ఐరన్, విటమిన్, థైరాయిడ్, కంటి మరియు నెలసరి సమస్యలకు చికిత్స అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకు లో తహసిల్దార్ తనిఖీలు



**హత్నూర, మార్చి 25,(సిరి న్యూస్)** పెట్రోల్ బంకు యజమానులు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో తహసిల్దార్ ఫర్హీన్ షేక్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హత్నూర మండలం దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ఉన్న నర్సాపూర్ నుండి సంగారెడ్డి వెళ్లే ప్రధాన రహదారి నస్తిపూర్ గ్రామ శివారు లో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ యజమాని స్టాక్ ఉండగానే వాహనదారులకు పెట్రోల్, డీజిల్ ఇవ్వకుండా "నో స్టాక్" బోర్డులు పెట్టి బంకులో రానివ్వకుండా రాళ్లు అడ్డం పెట్టి వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు ఆరోపించారు.ఈ ఫిర్యాదులను మేరకు తహసిల్దార్ బంకును పరిశీలించారు. తనిఖీల సమయంలో బంకు లో తగినంత స్టాక్ ఉన్నప్పటికీ, వినియోగదారులకు సరఫరా చేయకుండా నిల్వ ఉంచినట్లు గుర్తించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ, "స్టాక్ ఉన్నప్పటికీ 'నో స్టాక్' అని చెప్పడం అనేది వినియోగదారులను మోసం చేయడమే. ఇలాంటి చర్యలు అసలు సహించము. వెంటనే సరఫరా ప్రారంభించాలి. లేకపోతే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. అదేవిధంగా, ప్రతి బంకులో స్టాక్ వివరాలను తెలుసుకోవాలని తన బృందంతో వివరించారు. వినియోగదారులకు ఇబ్బంది పెడితే అవసరమైతే లైసెన్సులు రద్దు చేసే చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన DPL క్రికెట్ మెగా లీగ్ పోటీలు



**రామాయ ంపేట , మార్చి 25 (సిరి న్యూస్ )** రామాయ ంపేట మండలం ప్రగతి ధర్మారంలో బుధవారం మండల స్థాయిలో నిర్వహించిన DPL క్రికెట్ మెగా లీగ్ ఫైనల్లో హవేలీ గన్పూర్, భీమ్రావుపల్లి జట్లు తలపడ్డాయి. ఈ టోర్నీలో మొత్తం 52 జట్లు తలపడగా ఫైనల్ మ్యాచులో హవేలీగన్పూర్ విజేతగా నిలిచింది. 15 రోజులుగా సాగిన ఈ లీగ్ ఫైనల్లో ప్రథమ విజేతగా హవేలీగన్పూర్ , రన్నరప్ గా భీమ్రావుపల్లి జట్లు నిలిచాయి. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో స్పాన్సర్లు BRS నాయకులు బూరె శ్రీశైలం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, గొల్ల రవి ట్రోఫీతో పాటు విజేతకు రూ.25000, రన్నరప్ కు రూ.15000 ప్రైజ్ మనీ అందజేశారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు రాకేష్, నరేష్, సురేష్ , సలీంలతో పాటు సహకరించిన వారిని స్పాన్సర్లతో పాటు పలువురు ప్రశంసించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బస్తీ బాట



▪ మున్సిపల్ కౌన్సిలర్ ల పర్యటన

**రామాయంపేట, మార్చి 25 (సిరి న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తి బాట కార్యక్రమాన్ని నిర్వహించామని రామాయంపేట మున్సిపల్ పాలకవర్గం సభ్యులు తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఎస్సీ కాలనీ లో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు పర్యటించారు. ప్రతి వీధిలో పర్యటించిన పాలకవర్గం సభ్యులు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, సీసీ రోడ్లు, నూతన డ్రైనేజీ నిర్మాణం, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య లేకుండా వివిధ వార్డుల్లో బోరుబావుల తవ్వకం చేపడుతా మని హామీ ఇచ్చారు. ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఎస్సీ కాలనీ వద్ద పేరుకుపోయిన కట్టు కాలువ పూటికతీత పనులను ప్రారంభించారు. సొంత ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సందర్భంగా పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీఇచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్ లు గజవాడ నాగ రాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్, రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు దేమే యాదగిరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోచమ్మల గణేష్, మాజీ కౌన్సిలర్ లు చింతల యాదగిరి, బుర్ర అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాకి స్వామి, బోట్ల బాబు, బైరం కుమార్ పాల్గొన్నారు.

# వాలిడేషన్ చట్టంను రద్దు చేయాలని పెన్షనర్ల నిరసన



**అందోలు, మార్చి 25, (సిరి న్యూస్)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ చట్టం 2025 ను వ్యతిరేకిస్తూ టీఎస్ జీ ఆర్ ఈ ఏ పెన్షనర్లు సంఘం అధ్యక్షుడు బి.ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఎం. మనోహర్ ప్రసాద్ నేతృత్వంలో బుధవారం నిరసన తెలియజేశారు. కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులతో కలిసి ప్రధాన మంత్రి గారికి రెవెన్యూ డివిజనల్ అధికారికి ద్వారా వినతిపత్రము అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పెన్షనర్ల మధ్య 'పాత', 'కొత్త' అనే వ్యత్యాసాలను చూపే అధికారం ప్రభుత్వానికి లభిస్తుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. భవిష్యత్తులో వచ్చే పే కమిషన్ల ప్రయోజనాలను నిలిపివేసే అవకాశం ఉందని, ఇది సుమారు 65 లక్షల మంది పెన్షనర్ల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మార్చి 25, 2026న దేశవ్యాప్తంగా "బ్లాక్ డే"గా పాటిస్తూ నిరసనలు నిర్వహించాలని నిర్ణయించినందున బ్లాక్ డే పాటించడం జరిగిందన్నారు. చట్టంలోని సవరణలను వెంటనే రద్దు చేయాలని, పెన్షన్ హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరప్ప, రాధాకృష్ణ గౌడ్, రాజయ్య, వీరేశం, సదశివ గౌడ్, హీరాలాల్, పాండురంగం, అంజయ్య, వెంకటేశం, మానయ్య, మనోహర్ రెడ్డి, అప్పారావు, నాగారత్నం గౌడ్ , సత్యనారాయణ, శంకర్, పురషోత్తం, నర్సిములు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల దాడులు

▪ అక్రమ ఇసుక నిల్వలు జప్తు



**పాపన్న పేట మార్చ్ 25 (సిరి న్యూస్):** మండల పరిధిలోని గాజుల గూడెం, గాంధర్ పల్లి గ్రామాలలో రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ ఇసుక నిల్వలు,ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ లను గుర్తించి నిల్వలను జప్తు చేసి, రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పోలీసులకు అప్పగించారు.బుదవారం నమ్మదగిన సమాచారం మేరకు గాజుల గూడెం శివారులోని మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు రెవిన్యూ ఆర్ ఐ స్వామి వెళ్ళి పరిశీలించగా అనుమతులు లేకుండా అక్రమంగా రెండు ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పాపన్న పేట పోలీసులకు అప్పగించి. గాంధర్ పల్లి గ్రామంలో పెద్ద మొత్తం లో ఇసుక నిల్వలు చేశారన్న సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి పరిశీలించగా శివారులోని నిర్మానుష్య ప్రాంతాల లో పెద్ద మొత్తం లో ఇసుక నిల్వలు గుర్తించి నిల్వలను జప్తు చేసినట్లు ఆర్ ఐ స్వామి తెలిపారు. కాగా గత కొన్ని రోజులుగా మంజీరా పరివాహక ప్రాంతాల లో కొందరు ఇసుక సురులు మంజీరా తీరం నుండి ఇసుకను తొడుతున్నారని. దీంతో భూగర్భ జలాలు తగ్గే అవకాశాలు ఉంటాయన్నారు. మంజీరా నది తీరం నుండి ఇసుకను తోడిన, రవాణా చేసినవారిపై కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తూప్రాన్ మండలంలోని ప్రాథమిక పాఠశాల రెడ్యానాయక్ తాండ విద్యార్థుల ఘన విజయం



**తూప్రాన్ మార్చ్ 25 సిరి న్యూస్** తూప్రాన్ మండలంలోని ప్రాథమిక పాఠశాల రెడ్యా నాయక్ తాండకు చెందిన నలుగురు విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలు రాసి నలుగురికి నలుగురు ఎంపిక కావడం విశేషం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 5వ తరగతి గురుకులాల ప్రవేశ పరీక్షలో తూప్రాన్ మండలంలోని ప్రాథమిక పాఠశాల రెడ్యా నాయక్ తాండకు చెందిన విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరచారు ఈ పరీక్షకు హాజరైన నలుగురు విద్యార్థులు నలుగురూ అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.. ఎంపికైన విద్యార్థుల్లో ముగ్గురు తూప్రాన్ టోల్‌గేట్ గురుకుల పాఠశాలకు మరొకరు దాతర్‌పల్లి రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రవేశం పొందారు ఈ విజయం వెనుక రాష్ట్ర విద్యాశాఖ అందించిన సాధన గురుకుల ఎంట్రన్స్ ఐటమ్ బ్యాంక్ కీలక పాత్ర పోషించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. సుధాకర్ తెలిపారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్ సుధాకర్ ని తూప్రాన్ మండల విద్యాధికారి డా పర్వతి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు ఈ విజయం ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతున్నదన డానికి మరో నిదర్శనంగా నిలిచింది వారు తెలిపారు..

## నిత్యావసర వస్తువుల పంపిణిలో

# పారదర్శకత ఉండాలి

▪ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ ప్రతినిధి, మార్చి25(సిరి న్యూస్)** మూడు నెలల నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు.బుధవారం కౌడిపల్లి మండలం లోని కొట్టాల, వెల్మకన్య గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. మూడు నెలల రేషన్ పంపిణీ విషయంలో పారదర్శకత జవాబుదారుతనం పాటించాలని చెప్పారు. ఈసందర్భంగా కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతీ కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద్ , డిఎం సివిల్ సప్లై జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీల నిధులతో గ్రామాల అభివృద్ధి వద్దు



- దోమడుగు గ్రామస్తుల డిమాండ్
- ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతిపత్రం

**గుమ్మడిదల, మార్చి 25 ( సిరి న్యూస్):** జల కాలుష్యాన్ని వదులుతూ గ్రామాన్ని సర్వ నాశనం చేస్తున్న రసాయనాలను వెదజల్లే పరిశ్రమల నుండి వచ్చే నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవద్దని కేవలం ఎమ్మెల్యే, మున్సిపల్, ఇతర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటూ దోమడుగు గ్రామ కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, గ్రామస్తులు కలిసి పఠాన్ చెరువు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా కాలుష్యాన్ని విడుదల చేసే కంపెనీల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవద్దు అంటూ ఆందోళన చేస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో గత కొంతకాలంగా గాలి, నీటి కాలుష్యాల కారణంగా ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వినతి పత్రంలో తెలిపారు. గత ఏడాది ఆగస్టులో నల్లకుంట చెరువులో కి రసాయన పరిశ్రమలు విడుదల చేసిన వ్యర్థాల వల్ల చెరువు నీరు, భూగర్భ జలాలు పూర్తిగా కాలుష్యానికి గురయ్యాయని ఆరోపించారు. కాలుష్య సమస్యపై ఇప్పటికే పలుమార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని తెలిపారు. కాలుష్య సమస్య పూర్తిగా నివారించే వరకు ఏ విధమైన అభివృద్ధి పనులు చేపట్టవద్దని స్పష్టం చేశారు. ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూ, మరోవైపు రసాయన కాలుష్యం కొనసాగించడం తాము ఒప్పుకోమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా, రసాయన పరిశ్రమల నుంచి వచ్చే నిధులతో అభివృద్ధి పనులు చేయవద్దని, ముఖ్యంగా హెటెరో సంస్థకు సంబంధించిన నిధులు తీసుకోవద్దని డిమాండ్ చేశారు. దానికి బదులుగా శాసనసభ్యుని నిధులు, మున్సిపల్ నిధులు మరియు ఇతర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. గ్రామ పరిధిలో రసాయన పరిశ్రమలు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాయని, మరింతగా విస్తరిస్తున్నాయని ఆరోపిస్తూ వాటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దోమడుగు కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు బాల్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్, మంగయ్య, స్వచ్ఛ రెడ్డి, జైపాల్ రెడ్డి, గొంది వెంకటేష్, రాజు, రాఘవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి మోహన్ రెడ్డి తదితరులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## వ్యాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలి




**కొల్చారం, మార్చి 25, (సిరి న్యూస్)** కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వ్యాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కొల్చారం యూనిట్ సభ్యులు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాలిడేషన్ చట్టం ద్వారా పెన్షన్ దారులకు నష్టం జరుగుతుందని ఆ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస్ చారిని కలిసి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, రాములు, సుధాకర్, సరస్వతి, వీరయ్య, బాగా రెడ్డి, శ్యామల, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## రంగంపేటలో తైబజార్ వేలం



**కొల్చారం, మార్చి 25, (సిరి న్యూస్)** కొల్చారం మండలంలోని రంగంపేటలో టైం బజార్ వేలం జరిగింది. వేలంపాటలో 2 లక్షల 32000 రూపాయలకు రంగంపేట గ్రామానికి చెందిన కొమ్ముల లక్ష్మి నరసింహ గౌడ్ దక్కించుకున్నారు. వేలంపాటలో ఎనిమిది మంది పాల్గొన్నారు. 2026 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 2027 మార్చి 31 తేదీ వరకు తై బజార్ వసూలు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

## బొంతపల్లిలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**గుమ్మడిదల, మార్చి 25 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8, 9 తరగతుల విద్యార్థులకు నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. బొంతపల్లి మాజీ ఉప సర్పంచ్ సద్ది రామ్ రెడ్డి గారి 12వ వర్ధంతి సందర్భంగా సద్ది రాంరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రధాన కార్యదర్శి సద్ది రిషిక్ రెడ్డి మాట్లాడుతూ డ్రీమ్ బిగ్ వర్క్ హార్డ్ అనే నినాదంతో తమ తాత గారి స్ఫూర్తితో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా సహాయం అందించాలనే లక్ష్యంతో ట్రస్టు ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివితే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని సూచించారు. అలాగే ట్రస్టు చైర్మన్ సద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ వంటి విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు తోడ్పడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు మాట్లాడుతూ ట్రస్టు చేస్తున్న సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇటువంటి సహాయంతో విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి కి నిరసన ర్యాలీ నిర్వహించిన పెన్షనర్లు



**అమీన్ పూర్, మార్చి 25, (సిరి న్యూస్):** గత ఏడాది మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీ ఓ నంబర్ 25 ను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు పటాన్ చెరు, రామ చంద్ర పురం మండలాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి అమీన్ పూర్ ఎం ఆర్ ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ జీ ఓ వల్ల ప్రస్తుతం ఉన్న పెన్షన్ దారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. దేశ వ్యాప్తంగా ఈ రోజు అన్ని తాలూకా కేంద్రాలలో నిరసన ర్యాలీ లు నిర్వహించారన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తన జీ ఓ ను ఉపసంహరించు కావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామ చంద్ర పురం మండల విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘం నేతలు రాములు, శర్మ, ప్రకాష్, చంద్రా రెడ్డి, కే వి రవీందర్, ఎం అశోక్ కుమార్, టీ నాగ భూషణం, పైడి మర్రి మనోహర్, గుండం మోహన్ రెడ్డి, అంజయ్య, రామ చంద్ర గౌడ్, రత్నం, ప్రవీణ, నారాయణ, సుధాకర్ రెడ్డి, వై. బుచ్చి రెడ్డి, శంకర్, పోచయ్య. విఠలాచారి, బాబు రావు, వీరేశం, మల్లారెడ్డి, యాదయ్య, విఠల్ మల్లేశం,తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత ~అందరి భాధ్యత



**ఝరాసంఘం, మార్చి25{సిరిన్యూస్}** ఝరాసంఘం మండలంలో రోడ్డు భద్రత పై SI క్రాంతి కుమార్ పటేల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు పై ప్రయాణించే ప్రతిఒక్కరు నియమా నిబంధనలు పాటించాలి లేని యెడల తగిన శిక్ష కు మీరు అర్హులు కాబట్టి మధ్యం తాగివాహనాలు నడవరాదు ఎందుకంటే మిమ్మల్ని నమ్ముకుని ఒక కుటుంబం లేదా మీ తల్లిదండ్రులు మీ పై ఆధారపడి ఉండొచ్చు మీకు ఏదైనా జరిగితే అందరూ బాధపడాల్సి వస్తుంది కాబట్టి మద్యానికి బానిసలుగా మారి బంగారు భవిష్యత్ ని పాడుచేసుకోకండి. హెల్మెట్ కూడా తప్పనిసరి గా ధరించాలి ఆపద అనేది ఏ రూపంలో వస్తుందో తెలియదు కాబట్టి దయచేసి ప్రతి ఒకరు హెల్మెట్ ధరించి అవసరమైన పత్రాలు తమతో ఉండేవిధంగా చూసుకోవాలి.రాంగ్ రూట్ లో ప్రయాణం కూడా మంచిది కాదు కాస్త దూరంగా ఉన్నా యూ టర్న్ తీసుకుని సేఫ్ గా డ్రైవ్ చేయండి, అతిగా శబ్దాన్ని కలిగిన వాహనాలు నడపడం కూడా చట్టరీత్యా నేరం కాబట్టి వాహనాలను మోడీఫై చేసి శబ్దకాలుష్యన్ని కలిగే విధంగా నడుచుకోవద్దు, చివరగా ప్రజలందరికి కోరుకునేది ఎందంటే రోడ్డు నియమాలు పాటించండి జాగ్రత్తగా గమ్యాన్ని చేరుకోండి అని సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ పాటిల్ ప్రజలకు జాగ్రత్తలు సూచించారు..

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.